**పత్రికాప్రకటన** **కాకినాడ, జూన్ 16, 2020.**

జిల్లాలో ఉపాధి హామీ పథకంలో పెద్ద ఎత్తున పనులు గుర్తించి జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించే విధంగా ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించాలని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి ఆదేశించారు.

మంగళవారం కలక్టర్ తన కార్యాలయ కోర్టు హాలులో జాయింట్ కలక్టర్ లు జి.లక్ష్మిశ, కీర్తీ చేకూరి, జి.రాజకుమారి తో కలిసి క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ కోవిడ్ -19 ప్రభావం వలన ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారు తమ స్వస్థలాలకు చేరుకున్న నేపధ్యంలో అలాంటి వారికి ఉపాధి కల్పించవల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి పనులకు గాను రోజుకు రూ.237/- చెల్లిస్తున్నందునఆ దిశగా గ్రామాలలో పెద్ద ఎత్తున పనులు జరిగే విధంగా ఎంపిడిఓలు పని చేయాలన్నారు. నరేగ లో రోజుకు ఐదు లక్షల మంది పని చేసే విధంగా లక్ష్యాలు ఉన్నందున తదనుగుణంగా జాబ్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఈ పనుల నిర్వహణలో క్షేత్ర స్థాయి సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ఉపాధి పనుల్లో జిల్లా రాష్ట్రం లోనే ప్రధమ స్థానంలోనే ఉందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. వెలుగు సంస్థలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు 2 లక్షల 87 వేల మంది నమోదయి ఉన్నారని, వీరందరికీ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు అందించాలని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి పలు సూచనలు చేశారు.

రాబోయే ఖరీఫ్ సీజన్ లో రైతులకు కావలసిన పూర్తి వివరాలు గ్రామాలలో ఏర్పాటు చేసే రైతు భరోసా కేంద్రాల్లో అందే విధంగా పనులు జరగాలన్నారు. మార్చి 31, 2021 నాటికి పూర్తి స్థాయిలో ఈ కేంద్రాలు పని చెసేలా క్షేత్ర స్థాయిఅధికారులు పని చేయాలన్నారు.

గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బందిని, మండల స్థాయి అధికారులు ప్రోత్సహించే విధంగా పర్యవేక్షిస్తే గ్రామ పరిపాలనలో మంచి ఫలితాలు వస్తాయన్నారు.

జూలై 8వతేదీన పంపిణీ చేసే ఇళ్ళ పట్టాల కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా గుర్తించిన భూముల్లో రోడ్ల నిర్మాణంతో పాటు హద్దులు తెలిపే రాళ్ళు పాతడం, లబ్దిదారులకు సంబంధించిన లాటరీ పద్ధతిలో నివాస స్థలాలను గుర్తించే విధంగా యంపిడిఓలు, తహాశిల్దార్లు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలన్నారు. 20 ఎకరాలకు మించి లేఅవుట్ లో ఆర్చ్ ల నిర్మాణ పనులు ప్రారంభించాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లకు కలక్టర్ ఆదేశించారు.

కౌలుదార్లకు అందించే సిసిఆర్.సి. కార్డుల జారీ ప్రక్రియను గత సంవత్సరం మాదిరిగా చేపట్టాలన్నారు. కొంత వరకు పూర్తయిన పోలవరం పునరావాస కేంద్రాలకు ముంపు ప్రాంతాల గరిజనులను తరలించే విధంగా ఏజెన్సీ ప్రాంత అధికార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే పూర్తయిన గృహాలకు కావలసిన త్రాగు నీరు విద్యుత్ ఛ్చక్తి ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నాడు- నేడు పనులు ఆగస్టు 3వతేదీ న స్కూల్స్ తెలిచే నాటికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయా శాఖల అధికార్లకు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు ఆదేశాలు జారీ చేశారు.

జాయింట్ కలక్టర్(ఆర్) జి.లక్ష్మిశ మాట్లాడుతూ రైతు భరోస, గ్రామ సచివాలయాలు , గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, అంగన్ వాడీ భవనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నందున వీటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆర్.బి.కె., సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు స్థలాల సమస్య లేదని జేసి తెలిపారు.

జాయింట్ కలక్టర్ (డి.) కీర్తి చేకూరి మాట్లాడుతూ వార్డు సచివాలయాలు పూర్తి స్థాయిలో పని చేసే విధంగా పట్టణాభివృద్ధి ప్రాంతీయ సంచాలకులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఆగస్టు 12వ తేదీన ప్రారంభించనున్న వై.యస్.ఆర్. చేయూత పథకానికి సంబంధించి అర్హులైన లబ్దిదారులను గుర్తించే విధంగా క్షేత్ర స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని జేసి ( డబ్ల్యూ) జి.రాజకుమారి అన్నారు.

ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలక్టర్ డా.అపరాజిత, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, జడ్.పి.,సిఇఓ యం.జ్యోతి, బిసి వెల్ఫేర్ డిడి సుబ్బలక్ష్మి, సాంఘిస సంక్షేమ శాఖ జేడి లక్ష్మిదేవి, డిఆర్.డి .ఏ. పిడి హరినాధ్ బాబు, పిడి హౌసింగ్ వీరేశ్వర ప్రసాద్, ఎస్.ఇ. పిఆర్ నాగరాజు, ఎస్.ఇ., ఆర్.డబ్ల్యూ.ఎస్. గాయిత్రి దేవీ, ఎల్.డి.యం. షణ్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )